మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

వనపర్తి జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

వనపర్తి ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ మీటింగ్ హాల్లో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఛీఫ్ సూపరిండెంట్ డిపార్ట్మెంటల్ అధికారి కస్టోడియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 37కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 7054మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. నిర్వహణకు ముందు నిర్వహించాక పరీక్షల అధికారులు చేయాల్సిన పనుల గురించి వివరించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష కేంద్రాల దగ్గర 144సెక్షన్ ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్లు తీసుకురావద్దని తెలిపారు. వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ముఖ్య ఔషదాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ ను ఆదేశించారు. ఆర్టీసీ వారు జిల్లా నలుమూలల నుండి బస్సులు నడపాలని ఆదేశించారు. సీసీ కెమరాలు ముందే ప్రశ్నా పత్రాల బండీలను తెరవాలని అలాగే జవాబు పత్రాలు కూడా కట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఈఓ రవీందర్, ఆర్డీఓ పద్మావతి, అధికారులు తదిరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

రైతుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం : డికె అరుణ

గద్వాల ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త : గట్టు మండలం, చిన్నోనిపల్లె గ్రామంలో పోలీసు బలగాలు అర్ధరాత్రి రైతులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా ఆమె ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవిఎన్‌రెడ్డి గెలుపు పట్ల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దుచేయాలని అక్కడి రైతులు 422 రోజులుగా దీక్ష చేసిన తెలంగాణ ప్రభు త్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. చిన్నోనిపల్లె రిజర్వాయర్ విషయంపై ఆనాడే రూలింగ్ పార్టీ లో ఉన్న ఫిర్యాదు చేశానన్నారు.ప్రాజెక్టు వల్ల ఇక్కడ స్టోరేజీకి మాత్రమే తప్ప ఆయకట్టు లేదని తెలిపానన్నారు. 9 ఏళ్లుగా ప్రభుత్వానికి అవసరం రాని ప్రాజెక్టు ఇప్పుడిప్పుడే ఎందుకు గుర్తొచ్చిం దని ప్రశ్నించారు. ఓట్లప్పుడు మాత్రమే ఇక్కడ ప్రాజెక్టులు గుర్తుకొస్తాయా అని ప్రశ్నించారు. ఇక్క డి రిజర్వార్‌కు ఆయకట్టు లేదని అధికారులకు తెలుసని చెప్పారు. కరీంనగర్ జిల్లా మావిచిగురు మండలం ఓబులాపురం గ్రామంలో తోటపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేసినప్లే ఇక్కడి ప్రాజెక్టును రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆనాడు రాయలసీమ రైతులు ఇక్కడ రైతులు నీటికోసం తలలు పగలకొట్టుకున్నారని, ఇప్పుడు జిల్లాలోని రెండు నియోజకవర్గాల రైతులు తలలు పగలకొ ట్టుకునే పరిస్థితికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. ప్రాజెక్టు రద్దు చేయడంతో పాటు అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

తప్పుడు హామీలతో అధికారంలోకి..

- బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త: తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ, బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ప్రజలకు కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలను రాహుల్ గాంధీ సందేశాన్ని గడపగడపకు చేరవేసే ఉద్దేశంలో తలపెట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా జైలు వెనుక భాగంలోని మోమిన్‌పుర 25వ వార్డులో మహ్మద్ ఫయాజ్ ఆధ్వర్యంలో ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర వైఫల్యా లను ప్రజలకు వివరిస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను తెలుపుతూ పేదలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ , బీజేపీలు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కాయని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని, రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10రోజుల్లోనే ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని, రూ.500కే సిలిండర్ అందజేస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర, ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షల అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్, సంజీవ్ ముదిరాజ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మన్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాక కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, నాయకులు బెనహర్,మల్లు నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, మహ్మద్ ఫయాజ్ పాల్గొన్నారు.

వార్డులో పర్యటిస్తున్న జి మధుసూదన్‌రెడ్డి

కోయిల్‌కొండ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశా..!

మండలానికి సాగునీరు తేవడమే నా జీవిత ఆశయం పేట ఎమ్మెల్యే

కోయిల్‌కొండ,మార్చి 21 ప్రభాతవార్త : మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచానని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రాస్‌పల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కార్పోరేషన్ నుండి మంజూరైన రుణాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలానికి సాగునీరు తేవడమే నా జీవిత ఆశయమని ఎమ్మెల్యే తెలిపారు. సాగునీరు తెచ్చి బీడు భూములన్ని పచ్చని పంట పొలాలుగా మార్చడమే నా ముందున్న లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పథకం లేని ఇల్లు లేదన్నారు. దేశంలో నేడు తెలంగాణ రాష్ట్రంలోనే వరి ఎక్కువగా సాగవుతుందన్నారు. ఒంట రి మహిళలకు అందిస్తున్న పింఛన్లు, రైతుబంధు పథకం తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో మరెక్కడ అమలు కావడం లేదన్నారు. అభివృద్ధి పనుల కోసం కోయిల్‌కొండ మండలానికి కేవలం వారం రోజుల్లోనే రూపాయలు మూడుకోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు ఎస్. రవిందర్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి శశికళ భీంరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వైస్ ఎంపిపి పారుపల్లి బి. కృష్ణ,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గోపాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గుణాత్మక విద్య

మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి21, ప్రభాతవార్త: కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గుణాత్మక విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఏనుగొండ సమీపంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం 2021-22 సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు సాధించిన ఫలితాలు, మౌలిక వసతులు,పరిపాలన, సిలబస్, ఇతర అంశాలపై సమీక్షించారు. వందకు వంద శాతం ఉత్తీర్ణులయ్యారని, పాఠశాలకు అప్రోచ్ రహదారి కావాలని ప్రిన్సిపాల్ దశరథ రామ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిశీలిస్తామని తెలిపారు. ఏప్రిల్ మొదటి వాకంలో మరోసారి సందర్శిస్తానని వెల్లడించారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సమీక్షిస్తున్న కలెక్టర్

షడ్రుచుల సంగమం.. ఉగాది..!

షడ్రుచుల సంగమమే ఉగాది పండుగ..తీపి,వగరు,చేదు,పులుపుల కలయికనే ఈ పండుగ ప్రాముఖ్యం అంటారు. తెలుగు సంవత్సారాది ఉగాది పండుగను జిల్లా ప్రజలు బుధవారం చైత్ర శుక్ల పాడ్యమి రోజున ఆనందోత్సాహాల మద్య భక్తి శ్రద్ధలతో,సాంప్రదాయం ప్రకారం జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా పండుగను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా దేవాలయాలలో పూజలు.పంచాంగ శ్రవణ కార్యక్రమాల కోసం అన్ని ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.

దేవరకద్ర,మార్చి 21 ప్రభాతవార్త

- నేడు శోభకృత్ నామ సంవత్సరం
-ఉగాది కొత్తజీవితానికి, శుభసూచకానికి నాంది
-ఆలయాలలో పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు

శుభసూచకం ఉగాది..

వసంతకాలంలో ప్రకృతిలో నూతనోత్తేజం, చైతన్యం మొదలై ప్రకృతి పచ్చగా చివురించడం శుభసూచకంగా భావిస్తారు. అందుకే కొత్త జీవితానికి నాందిగా కూడ ఉగాదిని జరుసుకొంటారు.ఉగాది పండుగకు ప్రత్యేకం పచ్చడి,రెండవది పంచాంగ శ్రవణం.ప్రతి ఇంటా ఉగాది పచ్చడి చేసి ఇంటిల్లిపాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించే ఆనవాయితీ ఉంది.తెలుగు సంవత్సరం మొదలు రాశిఫలాలు, గ్రహస్థితులు ఉలా ఉన్నాయో తెలుసుకోనేందుకు ఆలయాల్లో పంచాంగ శ్రవణాన్ని వినిపిస్తారు.

ఉగాది పచ్చడి విశిష్టత..

ఉగాది అంటే సృష్టి ఆరంభమైన రోజుగా పురాణాలలో ఉంది.ఈ పండుగ రోజున ప్రతి ఇంట్లో శుభచిహ్నంగా భావించే మామిడి తోరణాలను ఇంటి గుమ్మాలకు అలంకరిస్తారు. కొత్త పనులు చేపట్టాలనుకొనే వారు ఉగాది నాడే శుభారంభం చేస్తారు. కొత్త వాహనాలు కొనాలంటే కూడ ఈ రోజునే కొనడానికి ఎంతగానో ఇష్టపడుతారు. పండుగ పత్యేకమైన ఉగాది పచ్చడిని తీసుకొని దినచర్యను ప్రారంభిస్తారు.బెల్లం తీపి ఆనందానికి ప్రతీకగా,ఉప్పు జీవితంలో ఉత్సాహం,రుచికి సంకేతికంగా,వేపపువ్వు చేదు బాదలను కలిగించే అనుభవాలను,చింతపండు పులుసు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులను,పచ్చి మామిడి ముక్కలు వగరు,కొత్త సవాళ్ళకు ప్రతీకగా,కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులను సూచిస్తుందంటారు. అందుకే ఉగాది రోజు షడ్రురుచుల సమ్మేళనమైన పచ్చడిని ప్రతి ఇంట్లో పండుగ రోజు చేస్తారు.

చైత్ర శుక్ల పాడ్యమినాడే ఎందుకంటే..

వసంత మాసంలో వచ్చే ఈ పండుగను ప్రకృతికి అవినాభావ సంబందం ఉంటుంది.భారతీయ సాంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమినాడే అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణాలలో ఉంది. ఈ రోజునే బ్రహ్మ సృష్టిని సృష్టించాడని బలంగా విశ్వసిస్తారు. ప్రభావ నామ ఉగాదితో బ్రహ్మకల్పం మొదలైనేటికి కొనసాగుతూనే ఉంది.

శ్రీ శోభకృత్ అంటే..

కాలగమనంలో 60 సంవత్సరాలు తెలుగు సంవత్సరాలుగా ఉన్నాయి. ఈ నెల 22న బుధవారం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మొదలుకానుంది.శోభకృత్ అంటే అందరి జీవితాలలో వెలుగును నింపేది అని,ఉద్యాన వనాలన్ని పూలశోభతో కళకళలాడుతూ ఉండే సంవత్సరమని అర్థం.

తెలుగువారికి ఇష్టమైన వండుగ:

మఠం సూరేశ్‌స్వామి,పూజారి గోపన్‌పల్లి

తెలుగు వారందరూ ఇష్టంగా జరుపుకొనే తొలి పండుగ ఉగాది. ఈ పండుగ రోజున అలయం దర్శనం చేయడం.పెద్దలు,గురువుల ఆశిర్వాదం తీసుకోవడం వల్ల పుణ్యఫలం సిద్ధిస్తుంది.ఉగాది పచ్చడి ఆచారంతో పాటు ఆరోగ్యపరంగాను మేలు చేస్తుంది.

కొత్త జీవితానికి నాంది:

ఉగాది పండుగ తెలుగు వారికి అత్యంత పవిత్రమైన పండుగ.ఈ పండుగ రోజునే కొత్తదనాన్ని ప్రతిఒక్కరు కోరుకొంటారు.రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు.సకల జనులు సైతం ఈ పర్వదిన నుంచి కొత్త పనులు ప్రారంభిస్తుంటారు.

హరిశంకరశర్మ,అర్చకుడు
దేవరకద్ర వాసవిమాత దేవస్తానం

ఆదాయ పన్నులపై అవగాహన కలిగి ఉండాలి..

టిడిఎస్ గురించి ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలి :మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త : ఆదాయపన్ను చెల్లింపు, టిడిఎస్‌పై ప్రతిజిల్లా అధికారి, డ్రాయింగ్ ఆఫీసర్, ఉద్యోగులందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కోశాధికారి కార్యాలయ ఆధ్వర్యంలో ఆదాయపు పన్నుశాఖ సహకారంతో జిల్లా అధికారులు, డ్రాయింగ్ ఆఫీసర్లకు ఉద్దేశించి టిడిఎస్‌పై ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను చెల్లింపుపై ప్రతి ఒక్కరికి అపోహలు, అనుమానాలు ఉంటాయని, అయితే వాటిని నివృత్తి చేసేందుకు జిల్లా స్థాయిలో సరైన వృత్తినైపుణ్యం కలిగిన వారు, విషయ పరిజ్ఞానం ఉన్నవారు లేకపోవడం వంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆదాయపు పన్నుశాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సెమినార్‌ను ఏర్పాటు చేసి వారి అనుమానాలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అందువల్ల జిల్లాలోని డ్రాయింగ్ అధికారులు తప్పనిసరిగా ప్రతినెల టిడిఎస్ కట్టించడంతో పాటు ప్రతి ఉద్యోగికి సంబంధించి ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడం, తదితర అంశాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. హైదరాబాద్ ఆదాయపు పన్నుశాఖ కార్యాలయం నుండి హాజరైన ఐఆర్ఎస్ అధికారి జాయింట్ కమిషనర్ పి. కృష్ణకుమార్ మాట్లాడుతూ డ్రాయింగ్ అధికారులు ప్రతి సంవత్సరం ఉద్యోగులకు సంబంధించిన ఆదాయపు పన్ను డిడక్షన్స్, అదేవిధంగా ఇన్‌కం టాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడం, టిడిఎస్

హాజరైన అధికారులు

అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ రవినాయక్

వంటి వాటి పట్ల లావాదేవీలు నిర్వహించేందుకు వీటి గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఒకవేళ వీటి సమర్పణ విషయంలో తప్పులు జరిగినట్లయితే నేరుగా జిల్లా అధికారిపైనే పెనాల్టీ విధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. చాలామందికి ఈ విషయాలు తెలియవని, ముఖ్యంగా జీతంలో నుండి ఇన్‌కం టాక్స్ డిడక్షన్, టిడిఎస్ చెల్లింపు వాటి పట్ల అవగాహన లేని కారణంగా తప్పులు జరుగుతుంటాయని, వాటన్నింటిని సరిచేసుకునే ఉద్దేశంతోనే జిల్లా స్థాయిలో టిడిఎస్‌పై సెమినార్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సరైన విధానంలో టిడిఎస్ ఫైల్ చేయడమే కాకుండా ప్రతి క్వార్టర్ టిడిఎస్ ఎలా ఫైల్ చేయాలో తెలుసుకోవాలని అన్నారు. ఇందుకు సంబంధించి తప్పులు జరిగితే ఇన్‌కం టాక్స్ చట్టం ప్రకారం విధించే జరిమానాలు, శిక్షల పట్ల అన్ని సెక్షన్లు, తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సెమినార్లను నిర్వహించి డ్రాయింగ్ అధికారులను చైతన్యం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. డ్రాయింగ్,డిస్బార్సింగ్ అధికారులు నేరుగా వారి ఉద్యోగుల జీతాలు టిడిఎస్ చేయకుండా థర్డ్ పార్టీకి ఇవ్వడం వల్ల థర్డ్ పార్టీ ఇన్‌కం టాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడంలో ఎన్నో తప్పులు చేస్తుంటారని, వాటన్నింటిని జాగ్రత్తగా చూసుకున్న తర్వాతనే ఫైల్ చేయాలని తెలిపారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ఇన్‌కం టాక్స్ అధికారి ఎ. మధుసూదన్‌రావు, జిల్లా కోశాధికారి కోమలి తదితరులు మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, అందరు జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి డ్రాయింగ్ అధికారులు ఈ సెమినార్‌కు హాజరయ్యారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త : మంగళవారం మధ్యాహ్నం ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీలోని ఎకో పార్కులో అంతర్జాతీయ అటవి దినోత్సవం సందర్భంగా పార్కులో మొక్కలు నాటి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొక్కను నాటి ప్రతి ఒక్కరు నాటి మొక్కలు బ్రతికేటట్లు చూడాలన్నారు. మొక్క నాటడం వల్ల అవి పెరిగి పెద్దయిన తర్వాత మంచి నీడను, వాయుకాలుష్యం కాకుండా ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీలలో ఖాళీగా ఉన్న స్థలాలలో పండ్ల, పూలమొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా అటవిశాఖ అధికారిణి వీణ వాణి, కన్యాకుమారి, పద్మ నళిని, నారాయణరావు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..

- సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అదర్శం
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త: తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుతూ ప్రజలందరికీ పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో, సిరిసంపదలతో జీవించాలని కాంక్షించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశమంతా విస్తరించాలని కోరుతున్నట్లు తెలిపారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో తెలంగాణ మరింత ప్రగతి సాధించాలని కోరారు.

జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు: ఎస్పీ నరసింహ

జిల్లా ప్రజలందరూ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ మహబూబ్‌నగర్ ఎస్పీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఎలాంటి అవంతరాలు, ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

- మార్చి 20 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జిల్లాలో పోషణ్ పక్వాడా కార్యక్రమం: జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త: మార్చి 20 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్‌మెంట్‌లు వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య తదితర శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత ఇతర జబ్బులను అరికట్టడానికి పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్కొ శాఖకు లక్ష్యాన్ని నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ పక్షం రోజుల పోషణ్ అభియాన్‌లో ప్రతి అంగన్‌వాడీ సెంటర్ ద్వారా 5 సంవత్సరాల లోపు పిల్లలు ప్రతి ఒక్కరికి ఖచ్చితమైన బరువు, కొలతలు తీసి రిజిస్టర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఇందులో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. నట్టల నివారణ మందులపై, పిల్లలకు ఏ ఏ టీకాలు అందించారనే వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు టెక్ హోమ్ రేషన్ వివరాల అప్‌డేట్ చేయడం కార్యక్రమాలను లక్ష్యంగా పెట్టుకొని 100 శాతం

పోషణ్ పక్వాడా అభియాన్ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి ఉదయ్‌కుమార్

ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని శాఖ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పోషణ్ పక్వాడా గోడ పత్రికను ఆ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, డీపీఓ కృష్ణ,బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇమ్యూనేజేషన్ అధికారి రవినాయక్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్, డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, సచ సెంటర్ అధికారిణి సునిత, డీసీపీఓ నిరంజన్, సీడీపీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి...

భల్లాఘణపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

వనపర్తి క్రైమ్,మార్చి 21 ప్రభాతవార్త: వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని జల్లాఘణపూర్ మండల పోలీస్ స్టేషన్ వార్షిర తనిఖీల్లో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి తనిఖీ చేశారు.పెండింగ్‌లో ఉన్నకేసులు దర్యాప్తువివరాలు ఘణపూర్ ఎస్సై కె.శ్రీహరిని అడిగి తెలుసుకున్నారు.పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ కౌంటర్‌ను సందర్శించి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంగా ఉండాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్దంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాద్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఘణపూర్ మండలంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించిన వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు.డ్రంక్ డ్రైవ్‌టెస్టులు నిర్వహించి -మిగతా 2లో..

యువత ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలి

కల్వకుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:యువత తమ ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలని కల్వకుర్తి వెంకటరమణ ఆసుపత్రి వైద్యులు వీరమళ్ల శరత్, ప్రభుత్వ కంటి సహాయ వైద్యులు వీరమళ్ల వెంకటస్వామిలు పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి మినీ స్టేడియంలో జరుగుతున్న కేపీఎస్ సీజన్-2 టోర్నమెంట్ లో భాగంగా రెండో రోజు క్రీడలను ఎంపీపీ సామ మనోహర, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, ఎంపీడీఓ ఆంజనేయులు, వైద్యులు వీరమళ్ల శరత్, వీరమళ్ల వెంకటస్వామిలు క్రీడాకారులను పరిచయం చేసుకొని

క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగాలన్నారు. క్రీడల వల్ల యువతలో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడుతాయని, ప్రతి ఒక్కరు క్రీడల పట్ల తమ ఆసక్తిని కనబర్చాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు జమ్ముల శ్రీకాంత్, రాజేందర్‌రెడ్డి, సైదులు, నిర్వాహకులు దుబ్బ నాగేష్, హరికృష్ణ శర్మ, జహీర్, మేకల శ్రీనివాస్, శ్రీధర్, భాను, ముషరఫ్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి కంటి వెలుగు

కల్వకుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:అంధత్వ రహిత సమాజ నిర్మాణం చేపట్టాలనే రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ పరిధిలోని 22వ వార్డులో వార్డు కౌన్సిలర్ బోజిరెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, కాలనీ వాసులు, కంటి వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు అందజేత...

వెల్దండ, మార్చి 21 ప్రభాతవార్త:వెల్దండ మండలం కస్తూర్భా బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు ఆనంద్‌గౌడ్ పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చదువు లేకుంటే ఒకరి దగ్గర జీతానికి పని చేయాల్సి వస్తుందని, కష్టపడి చదివితే మీ జీవితాలకు మీరే అధికారి అవుతారన్నారు. సదుపాయాలు అన్ని ఉన్నప్పటికి చదువుని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకొని పరీక్షల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలకు కూర్చీలను అందించారు. కార్యక్రమంలో ఎస్ఓ మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

యువతీ, యువకులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటిరీయల్ అందజేత..

కల్వకుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో పోటీ పరీక్షల్లో యువతీ, యువకులు ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటిరీయల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ యువతీ, యువకులు ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదువుతూ ఉద్యోగాలు సాధించాలన్నారు. ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మదన గోపాల్, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, శేఖర్, షఫీ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ రవిందర్‌రావును సన్మానించిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

గద్వాల ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త : కెటిఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాల నిమిత్తం గద్వాలజిల్లాకు వచ్చిన జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవిందర్‌రావును జడ్పీఛైర్‌పర్సన్ తిరుపతయ్య క్యాంపుకార్యాలయంలో మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా వచ్చిన ఎమ్మెల్సీ జోగులాంబ గద్వాల జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల సుదీర్ఘచర్చ జరిపారు. అనంతరం అక్కడే టిఫిన్ చేశారు. అతిథిగా వచ్చిన ఎమ్మెల్సీని జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

కంటి లోపాలు లేకుండా శస్త్రచికిత్సలు చేయించుకోవాలి..

జగత్పల్లి, చిన్నమందడిలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి..

పెద్దమందడి,మార్చి 21 ప్రభాతవార్త: మండల పరిధిలోని జగత్పల్లి, చిన్నమందడి గ్రామాల్లో మంగళవారం జడ్పీ చైర్మెన్ లోక్ నాథ్ రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డిలు కంటి వైద్య శిబి రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబి రంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన వారు శస్త్ర చికిత్సలు చేయించుకొని ఉచితంగా మందులు, కళ్లద్దాలను తీసుకోవాలని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డిలు సూచించారు. అనంతరం చిన్నమందడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు ప్రభుత్వం తరుపున వచ్చే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందజేయాలని ప్రతి విద్యార్థి పట్ల ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లను వారు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం ప్రగతి పౌష్టికాహార పంపిణీ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి...

మొదటిపేజీ తరువాయి భాగం..

ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి సమాచారమైన డయల్ 100 ద్వారా తెలుపవచ్చు నని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయం త్రం విజిబుల్ పోలీసింగ్ లో బాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాల్లో, పట్టణాల్లో, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, యువకులకు గ్రామాల విపీఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నడిగడ్డ మార్పు కోసమే ఆత్మగౌరవ పాదయాత్ర: గొంగళ్ల రంజిత్‌కుమార్

5వ రోజు కెటిదొడ్డి, ధరూర్ మండలాల మీదుగా పాదయాత్ర

రంజిత్‌కుమార్‌పై పూలవర్షం కురిపించి స్వాగతం పలికిన గ్రామస్తులు

ఆత్మగౌరవ పాదయాత్రలో గొంగళ్ల రంజిత్‌కుమార్

ధరూర్,మార్చి 21 ప్రభాతవార్త : మండల పరిధిలో నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర 5వ రోజు వెంకటాపురం, ఈర్లబండ,పాతపాలెం గ్రామాల మీదుగా సాగిన ఆత్మగౌరవ పాదయాత్ర మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత ధరూర్ మండలంలోని నీలహళ్లి,నెట్టెంపాడు, నాగర్‌దొడ్డి, ద్యాగదొడ్డి, ఉప్పేరు గ్రామం వరకు కొనసాగింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా కెటిదొడ్డి మండలం ఈర్లబండ, పాతపాలెం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. అలాగే ధరూర్ మండలంలోని నీలహళ్లి, నెట్టెంపాడు,నాగర్‌దొడ్డి, ద్యాగదొడ్డి, ఉప్పేరు గ్రామానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో గొంగళ్ల రంజిత్‌కుమార్ విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర నిర్వహించడానికి ముఖ్య కారణం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద వర్గాలు బహుజన ప్రజలందరిని గ్రామగ్రామాన ఐకమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నడిగడ్డ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తూ నడిగడ్డ ప్రాంతంలో సరైన విద్యా, వైద్యం, సంక్షేమం అభివృద్ధి లేక వెనుకబాటుకు గురైన ప్రాంతమని ఈ నడిగడ్డ ప్రాంతంలో విద్య, వైద్యం సంక్షేమ అభివృద్ధికై మా పోరాటం నిర్వహిస్తామని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నడిగడ్డ మార్పు కోసమే బహుజన నాయకత్వాన్ని నిలబెట్టడం కోసం నడిగడ్డ ప్రజలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మీ 70 ఏళ్ల కుటుంబ పాలనలో మాకు విద్య, వైద్యం అందడానికి మా గ్రామాలకు రోడ్లు వేయడానికి ఇన్నేళ్లు కావాలా? అని ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని గ్రామాలలో గొడవలు సృష్టిస్తూ ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాతపాలంలో బోయ పావని అనేమహిళ భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా వింతు పింఛన్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది అలాగే నీలహళ్లిలో అర్హులైన వారికి పెన్షన్లు అందడం లేదని రంజిత్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు.నీలహళ్లిలో పొలంలో రైతు కూలీలతో ముచ్చటిస్తూ వారితో కలిసి వారు తెచ్చుకున్న సద్దిని ఆరగించారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, రంగస్వామి, కెటిదొడ్డి, మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, ఏసు, ఎల్లేష్, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ప్రేమ్‌రాజ్, తిమ్మప్ప, శివన్న, ఎల్లప్ప, మహాలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ..

రూ.2లక్షల భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

మృతుని కుటుంబానికి ప్రమాదభీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

ధరూర్,మార్చి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బోయ శివప్ప రోడ్డు ప్రమాదంలో మరణించారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి రూ. 3 లక్షల ప్రమాద భీమా కింద రూ. 2 లక్షల చెక్కును మంగళవారం వారి ఇంటికివెళ్లి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ పేద ప్రజలకు అండగా నిలిచారని గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుబంధు, రైతుభీమా, 24 గంటల కరెంటు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్, మిషన్ భగీరథ, అలాగే అనేకమైన సంక్షేమ పథాలను ప్రవేశపెట్టి నేరుగాప్రజలే లబ్ది పొందే విధంగా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్ అన్నారు. ప్రతి కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. సీఎం కెసిఆర్‌కు, గద్వాల ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల జడ్పీటిసి రాజశేఖర్, ధరూర్ వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, ఆలయ కమిటి ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బషీర్, భీంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పోషణ పక్షోత్సవాలు

పోషణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

మల్దకల్,మార్చి 21 ప్రభాతవార్త : మల్దకల్ 2,3 కేంద్రాలలో పురుషులకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా మల్దకల్ ప్రాజెక్టు సిడిపిఓ కమలాదేవి వ్యవహరించారు. చిరుధాన్యాలను ఉపయోగిస్తూ వంట చేసిన హరీష్, నరేంద్ర విజేతలుగా నిలిచారు.సిడిపిఓ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఉపయోగిస్తూ చేసిన వంటకాలు ఎంతో ఆరోగ్యకరమైనవి, బలవర్ధకమైనవని తెలిపారు. మన పెద్దలు చిరుధాన్యాలైన కొర్రలు,రాగుల, అరికెలు,సామలు, ఊదలు, వరిగలు, సజ్జలు, జొన్నలు ఉపయోగిస్తూ అనేక రకాల వంటకాలు తయారు చేసి తినేవారు. వారుధృడంగా ఉండి ఆరోగ్యంగా ఉన్నారు. కాని నేటితరం ఫాస్ట్ ఫుడ్స్‌కు అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారు. చిరుధాన్యాలు అంటే కూడా తెలియని వారు ఉన్నారు.ఈ పోషణ పక్షోత్సవాల్లో భాగంగా ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని వాటిని తినడం వలన కలిగే ప్రయోజనాలేంటో అందరికి తెలియజేయాలని తెలిపారు. చిరుధాన్యాలు గర్భిణీ స్త్రీలు తినడం వల్ల కడుపులో బిడ్డ ఆరోగ్యంగా పుడతాడని, పిల్లలకు ఇవ్వడం వల్ల వారు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు,పిల్లలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అందరితో హ్యాండ్‌వాష్ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పి. లక్ష్మి, రంగమ్మ, ఎన్. మహేశ్వరమ్మ, ఆయా నవీన, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు,పిల్లలు పాల్గొన్నారు.

వేదవాణి కిడ్స్‌ప్లే పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు..

ఉగాది సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

గద్వాల ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వేదవాణి కిడ్స్‌ప్లే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరు కలిసి నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండగ శోభకృత్ నామ సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ముందుగా విద్యార్థులచేత ఉపాధ్యాయుడు ఓమేష్ గణపతి, సరస్వతి, కలశపూజను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఓమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృతి భారతదేశం, సాంప్రదాయాలకు నిదర్శనాలు ఈ పర్వదినాన్ని కోరుకుంటున్నాయన్నారు. భారతీయులకు నూతన సంవత్సరం ఉగాదితో ప్రారంభమవుతుందన్నారు. పాశ్చాత్య సంస్కృతికి విద్యార్థులు అలవాటు పడకూడదన్నారు. మన పూర్వీకులు చూపిన మార్గంలో మనం నడవాలన్నారు.ఉగాదిపండగ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ రాబోయే నూతన తెలుగుసంవత్సరం శోభకృత్ నామ సంవత్సరలో విద్యార్థులందరి జీవితంలో కొత్తవెలుగులు రావాలని అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఆనందదాయకంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. విద్యార్థులందరికి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ధరూర్,మార్చి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామాలలో నిర్మిస్తున్న బిసి, ఎస్సీకు సంబంధించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్స్ (ఫంక్షన్ హాల్స్) పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఏ నియోజకవర్గంలో లేని విధంగా గద్వాల నియోజకవర్గానికి సీఎం కెసిఆర్ సహకారంతో ప్రత్యేక నిధులతో బిసి,ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సంబంధించిన వారికి వివాహ శుభ కార్యాలయాలు జరుపుకోవడానికి మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గద్వాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిసి, ఎస్సీ, మైనార్టీ జనాభా నిధులను కేటాయించడం జరిగిందని త్వరలోనే అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. పేద ప్రజలు వివాహ శుభకార్యాలు జరుపుకోవడాని కి త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల జడ్పీటిసి రాజశేఖర్, ధరూర్ వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, ఆలయ కమిటి ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి, బిఆర్ఎ స్ పార్టీ నాయకులు భీమ్‌రెడ్డి, బషీర్ గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోక కళ్యాణార్థమే సుదర్శన మహాయాగం..

ఉగాది పర్వదినం రోజంతా ఆధ్యాత్మిక కార్యక్రమాలు..

ప్రజలందరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి..

డాక్టర్ సర్వేశ్వర్ రిటైర్డ్ ఏఎస్పీ..

వనపర్తి ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త: జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, లోక కళ్యాణార్థం సుదర్శన మహాయాగం కార్యక్రమం తలపెట్టినట్లు రిటైర్డ్ ఏఎస్పీ డా.సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వనపర్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఏఎస్పీగా పదవి విరమణ చేసిన తరువాత సామాజిక సేవలతో పాటు ప్రజాసేవ అంకితం కావడానికి నిర్ణయించుకున్నానని దీనిలో భాగంగానే వనపర్తి జిల్లా కేంద్రంలో శుభకృత్ నామ ఉగాది పర్వదినం బుధవారం నాగవరంలోని పద్మావతి శ్రీనివాస కళ్యాణమండపం లో సుదర్శన మహాయాగం అలాగే వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిపిస్తున్నమని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 10మంది వేద పండితుల చేతుల మీదుగా ఈ పవిత్ర కార్యక్రమం జరిపిస్తున్నామని తెలిపారు. శృంగారం ఆత్రేయ ఆచార్యుల పర్యవేక్షణలో ఉదయం 6 గంటల నుండి సుప్రభారత సేవతో మొదలుపెట్టి కార్యక్రమాలు మొదలవుతాయని, 11గంటలకు కృష్ణ యుజుర్వేద పండితులు విజయకుమారాచార్యులు పర్యవేక్షణలో సుదర్శన మహాయాగం ఉంటుందని అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవం, తీరువిధి సేవ, ఏకాంతం సేవతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు.ఈ పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యాక్రమానికి ప్రజలు భారీఎత్తున తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్ ఎంపిపి

మల్దకల్,మార్చి21 ప్రభాతవార్త : గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెలబండ గ్రామంలో మంగళవారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కొత్తింటి జయమ్మ, వైస్ ఎంపిపి వీరన్న రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు, కళ్లజోడు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని ఈ కంటి వెలుగు కార్యక్రమంలో అందరి జీవితాలతో వెలుగు నింపుతున్నారని తెలిపారు. అనంతరం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈనెల 21 నుంచి ఏప్రిల్ 12 వరకు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వైద్యాధికారి డా. ప్రణీత కంటి వెలుగులో భాగంగా ఆరు టేబుళ్లు ఏర్పాటు చేశామని మొదట టేబుల్ దగ్గర వివరాలు సేకరించి రెండవ టేబుల్ దగ్గర వైద్యాధికారి పరీక్షించి మూడవ టేబుల్ దగ్గర చుక్కల మందులు, నాలుగో టేబుల్ దగ్గర అధునాతన మిషన్‌తో పరిశీలించి ఐదవ టేబుల్ దగ్గర అవసరమైన వాటికి కళ్లజోడు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఎంపిడిఓ జి. కృష్ణయ్య, టిఆర్ఎస్ సీనియర్‌నాయకులు నారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి మారెప్ప, వార్డు మెంబర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆటోనగర్ అర్హులకు దుకాణాలు..

- సమగ్ర సమాచారం సేకరిస్తాం...

- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

- రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొహమ్మద్ మసీ ఉల్లాఖాన్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ వక్ఫ్‌బోర్డు స్థలంలో సమగ్ర సమాచారాన్ని సేకరించి అర్హులైన వారికి ఆటోనగర్‌లో నిబంధనల ప్రకారం దుకాణాలను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొహమ్మద్ మసీ ఉల్లాఖాన్ అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన మెకానిక్‌లు, ఇతర టెక్నికల్ కార్మికులు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నాంపల్లిలోని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మెకానిక్‌లకు 2012 నుంచి దుకాణాలు కేటాయిస్తామని హామీలు ఇస్తూ పట్టించుకోవడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా గతంలో ఇట్టి స్థలంలో ఆటోనగర్ నిర్మిస్తామని, స్థానిక వక్ఫ్ కమిటీ ఆధ్వర్యంలో తీర్మానించారన్నారు. మెకానిక్‌ల కోసం ఆటోనగర్‌ను ఏర్పాటు చేయకుండా ప్రధాన రహదారికి అనుసరించి 20 దుకాణాలను ఇతరులకు కేటాయించడానికి ప్రస్తుత కమిటీ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని రాగా సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు మహమ్మద్ హబీబ్ ఖాన్, మహమ్మద్ సాధిక్ పాషా, యాఖుబ్ బావజీర్, హబీబ్ ఉర రహ్మాన్, మొహమ్మద్ గౌస్, ఖాజాఖాన్, ఖాదర్, ఇమ్రాన్‌ఖాన్, హుస్సేన్, అక్షఫ్‌లతో పాటు పలువురు మెకానిక్‌లు ఉన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలి

వనపర్తి టౌన్,మార్చి 21 ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్‌సీ పశ్నాపత్రాల లీకేజీకి బాద్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ డిమాండ్ చేశారు. నిరసన దీక్ష అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కు సంబంధం ఉందని వ్యక్తిగత సహాయకుడు తిరుపతి ఈ ఘటనలో సూత్రధారిగా ఉన్నడని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ప్రవీణ్, కేటీఆర్ సిఫారసుతో చేరాడని, మరొక నిందితుడు ఏపీ తిరుపతి కూడా జగిత్యల జిల్లా మాల్యాల మండల వారే నని, గ్రూప్-1 ప్రాథమిక పరీక్షలోతిరుపతి, రాజశేఖర్‌రెడ్డిల లీకేజీల కారణంగా మల్యాల మండలంలో వంద మం దికి పైగా వంద మార్కులు వచ్చాయని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక శాఖ నిర్వహిస్తున్న కేటీఆర్ శాఖ ద్వారా రాష్ట్రంలోని అన్ని డిపార్ట్‌మెంట్‌ల కంప్యూటర్ల నిర్వహణ జరుగుతుందని, లీకేజీ ఘటన వెలవడిన వెంటనే న్యాయ విచారణ లేకుండా ఇద్దరు వ్యక్తులు లీకేజీ కి పాల్పడ్డారని కేటీఆర్ ఎలా నిర్ధరణ చేస్తాడని, లీకేజీ బాద్యత వహిస్తూ కేటీఆర్ స్వచ్ఛంద రాజీనామా చేయాలి లేనిపక్షంలో కేటీఆర్ ను బర్తరఫ్ చేసే వరకు బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మం కొనసాగిస్తుందని హెచ్చరించారు. నిరసన దీక్షలో రాష్ట్ర నాయకులు బిశ్రీశైలం, కొండయ్య, కొమ్ము సామేలు, జిల్లా నాయకులుమాధవరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, సీతారాములు, కుమార స్వామి, సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దిరాజు,బాబురావు, బచ్చురాము,గోపినాయక్, కుమార్,అనుజ్ఞరెడ్డి, కల్పన, ద్వారపోగు నరసింహా, నారాయణ, మండల అధ్యక్షులు వెంకటస్వామి,రమేష్,రాము, దేవేందర్,సూగూరు రాములు, రాయన్న, విజయ్, యువమోర్చ



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

నాయకులు రాజశేఖర్ గౌడ్.అరవింద్, రఘు యాదవ్, బి.వెంకటేష్, బోలమోని రాము, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్రం కుట్ర

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం

అమరచింత,మార్చి 21 ప్రభాతవార్త: వామపక్షాల పోరాటాల ఫలితంగా అపనపటి యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అమలు చేస్తే బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్ను తుందని అమరచింత మండల సీపీఐ కార్యదర్శి అబ్రహాం అన్నారు. మంగళవారం అమరచింత జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద వర్గాలకు ఉపయోగ పడే ఉపాధిహామీ పథకంపై బీజేపీ ప్రభుత్వం అవినీతి ముద్రవేసి కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తా మని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26,27న కరీంనగర్ జిల్లా తెలంగాణ వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయని ఈ సమావే శంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్మాణాలు చేసి ఉద్యమాలకు సిద్ధమవుదామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎ.భాస్కర్,శ్యామ్‌సుందర్,కుతుబ్,ఎర్రన్న, సాయిలు, శేఖర్ పాల్గొన్నారు.

రూ.15వేల ఆర్థిక సహాయం చేసిన ఎస్ఎన్ఆర్ యువసేన

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఎన్ఆర్ యువసేన సభ్యులు

వనపర్తి టౌన్,మార్చి 21 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఉద్య మకారులు కరాటే శ్రీను అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలు సుకున్న ఎస్ఎన్ఆర్ యువసేన రూ.15వేల ఆర్థికం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో భారతి ప్రేమ్‌నాథ్‌రెడ్డి, వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి, గోపాల్, వినోద్ గౌడ్, యుగంధర్ రెడ్డి, లతీఫ్, మంద రాము, అనుపాటి రాము, రామస్వామి, శివగౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపల్లిలో పోలీసుల కళాజాత కార్యక్రమం

దేవరకద్ర,మార్చి 21 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో మంగ ళవారం రాత్రి పోలీసుల కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాట్సాప్, మూడనమ్మకాలు,బాల్యవివాహాలు,రోడ్డు ప్రమాదా లు తదతర విషయాలపై ఆవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసుల కళాజాత సభ్యులు ఆటపాటలతో గ్రామస్థులకు ఈ విషయా లను ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భగవంతరెడ్డి తో పాలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై తృణధాన్యాల పంపిణీ

వెల్దండ, మార్చి 21 ప్రభాతవార్త: రైతులు తృణధాన్యాల పంటలను పండించి లబ్ధి పొందాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్ల కుమార్‌లు అన్నారు.వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలోని రైతు వేధికలో ఆహారభద్రత పథకం మినుము పంట రకం ఈబీఎన్ 8 విత్తనాలమినికిట్స్‌సబ్సిడీపై రైతులకుసర్పంచ్‌లు అందించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతు తృణధ్యానాల పంటలకు వేసవి కాలం అను కూలంగా ఉంటుందని, పంట 65 నుంచి 70 రోజుల్లో రైతు చేతికి వస్తుం దన్నారు.ఉపసర్పంచ్‌రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయ కులు జైపాల్‌నాయక్, భాస్కర్‌రావు, ఏఓ మంజుల, ఏఈఓ హబీబున్నీసా తదితరులు ఉన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘన సన్మానం

వెల్దండ, మార్చి 21 ప్రభాతవార్త: కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంఎ పీ జయప్రకాష్, మండల కేంద్రానికి చెందిన రవీందర్‌నాయక్‌లు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వ ర్యంలో డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలోబీ ఆర్ఎస్ నాయకులు జంగిలి యాదగిరి, బాలకృష్ణ, శ్రావణ్ కుమార్, చందు, గజిని శ్రీను, లింగం, రఘుగౌడ్, రమేష్, రాజు, శ్రీను, గణేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

శ్రీశ్రీ గుంటి పంచముఖి ఆంజనేయస్వామి ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పీ ఛైర్మన్

స్వామి వారి పల్లకి సేవలో జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి

వనపర్తి రూరల్,మార్చి 21 ప్రభాతవార్త: వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామంలో అమావాస్య సందర్భంగా ఉదయం 6గంటలకు మూలవిరాట్ కు అభిషేకాలు, 9గంటలకు గణపతి పూజ, సుబ్రహ్మణ్యేశ్వర పూజ, నవగ్రహ పూజలు,11గంటలకు మహా అభిషేకం అర్చన నైవేద్యం మహా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థప్రసాదాల వితరణ జరిగింది. దేవస్థానానికి వచ్చి న భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి,పెద్దమందడి ఎంపీపీమేఘారెడ్డి, వనపర్తిఎంపీపీ కిచ్చారెడ్డి, సత్యారెడ్డి, నాగన్న యాదవ్,కౌన్సిలర్, అధ్యక్షులు రమేష్‌బాబు, గ్రామ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, మాజీ ఉపసర్పంచ్ పాపిరెడ్డి, పి.శివకుమార్, కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్,శేఖర్, పార్థసారధిగౌడ్, కుమార్, రామస్వామి, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

గద్దేగూడెం అడవిలో చరిత్ర పదిలం

◆ ఆదిమానవుల సమాధులుగా గతంలోనే గుర్తించిన పురావస్తుశాఖ ◆ రెండు ప్రాంతాలలో ఆదిమానవుల సమాధులు

దేవరకద్ర,మార్చి 21 ప్రభాతవార్త: ఈ ఫోలో చూస్తుంటే బండరాళ్ళను అలాపేర్చినట్లు కనిపిస్తుంది కదూ..అందులో ఓ చరిత్ర దాగి ఉంది. ఈ బండ రాళ్ళు ఆదిమానవులసమాధికి చిహ్నం.కీస్తు పూర్వం దాదాపు 2వేల ఏళ్ళనాటిది ఆ సమాధి.ఇది మనం చెప్పేది కాదు పురావస్తుశాఖ పరిశో ధనలో తేలింది.దేవరకద్ర మండలం గద్దేగూడెం అటవీప్రాంతంలో ఇలాం టి బండరాళ్లు చాలఉన్నాయి.వీటిని ఆంగ్లంలో బరియల్స్‌అని అంటారు. గత కొన్నేళ్ళ క్రితం దేవరకద్రకు చెందిన మన్యంకొండ నేచర్‌క్లబ్ అధ్య క్షుడు బల్సుపల్లి భగవంత్‌రెడ్డి,సభ్యుడు కృష్ణాచారి కోరిక మేరకు గద్దే గూడెంలో అడవి ప్రాంతంలో ఈ బండరాళ్ళు ఉన్న విషయం తెలుసుకొన్న జిల్లా పురావస్తుశాఖ అదికారులు గతంలో వచ్చి పరిశీలించారు. ఇవి ఆది మానవుల సమాధులలోని ఓ రకానికి చెందిన ఆదిమానవుల సమాధులని గుర్తించి నిర్దారించారు.గతంలో ఆదిమానవులు చనిపోతే కొన్ని పద్దతులలో వారిని ఖననం చేసేవారు.అవి ఫిట్ బరియల్స్,షిప్ట్‌బరియల్స్,మెగాలతిక్ బరియల్స్,డాల్మిన్ బరియల్స్‌రకాలు.ఈ పద్దతులలో ఆదిమానవులు చనిపోయిన వారిని ఖననం చేసేవారు. ప్రస్తుతం గద్దేగూడెం అటవీ ప్రాం తంలో ఉన్న సమాధులు డాల్మిన్ రకానికి చెందిన ఆదిమానవుల సమాది అని గతంలోనే నిర్దారిం చారు.ఈ సమాధులు గద్దేగూడెం అటవీ ప్రాంతం లోని ఆరెమూరెబండలు,దేవతల మూల అని పిలువబడే అడవిప్రాంతా లలో ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉన్నాయి.ఇందులో ఒన్ని కాలానుగుణం

దేవరకద్ర మండలం గద్దేగూడెం అటవీప్రాంతంలో ఆదిమానవుల సమాధి(ఫైల్)

గా పడిపోగా మరికొన్ని అలాగే ఉన్నాయి.ఈ సమాధులు గత చరిత్రకు ఆనవాళ్లుగా ఉన్నాయి.గతంలో ఈ ప్రాంతానికి సమీపంలో ఉపాధిహామి కూలీలు పనిచేస్తుండగా తవ్వకాలలో ఆదిమానవులు ఉపయోగించే పని ముట్లు లభ్యమయ్యాయి.దీంతో అవి ఖచ్చి తంగా ఆదిమానవుల సమా ధులే అని అనడానికి మరింత బలం చేకూరింది

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

వెల్దండ, మార్చి21 ప్రభాతవార్త: కంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని యెన్నం భూపతిరెడ్డి, దార్లకుమార్‌లు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని, ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలతో పాటు మందు లను అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్,

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు యెన్నం భూపతిరెడ్డి, దార్లకుమార్

నాయకులు జైపాల్‌నాయక్, గోరెంట్ల జగన్‌తో పాటు వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకోం..

● వందల కుటుంబాల ఉపాధికే దెబ్బ
● పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మౌన దీక్ష

పెబ్బేరు,మార్చి 21 ప్రభాతవార్త: వేణుగోపాలస్వామి ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకునేది లేదని ఆలయ పరిరక్షణ సమితి నాయ కులు అచలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఆలయ పరిరక్షన సమితి ఆధ్వర్యంలో ఆలయం నుండి పెబ్బేరు పుర పాలక కార్యలయం వరకు వందలాది మంది మూతికి నల్ల బ్యాడ్జీలు ధరిం చి మౌన దీక్ష చేశారు. ఈ సందర్భంగా పురపాలక కార్యాలయం వద్ద పరి రక్షణ సమితి సభ్యులు,అచలపక్షం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలకులు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సింది పోయి స్వా ర్థ ప్రయోజనాల కోసం భూములను కాజేయాలని చూడడం సరైనది కాద ని అన్నారు. ప్రతి శనివారం లాగే సంత స్థలం అన్యాక్రాంతమైతే దానిపై ఆధారపడ్డ వందలాది కుటుంబాలు వీధిన పడుతాయని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పెబ్బేరులో ప్రతి శనివారం జరిగే సంత గుర్తింపు పొందిందని ప్రతి ఏడాది సంత ద్వారా వచ్చే ఆదాయంతో పురపాలక కేంద్రం అభివృద్ది తో పాటువందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో కొందరు స్వప్రయోజనం కోసం ఆలయ భూమిని కాజేయాలని ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. పురపాలక కేంద్రంలో 12మంది కౌన్సిలర్ లు ఉండగా ప్రజలు చేస్తున్నఆందోళన కాంగ్రెస్ పార్టీకి చెందిన 4కౌన్సిలర్లు మాత్రమే పాల్గొ నగా అధికార పార్టీకి చెందిన 8మంది కౌన్సిలర్లు పాల్గొనకపోవడంపై ప్రజలు తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల ఒట్లతో గెలిచిన పురపాలక అధి కార పార్టీ కౌన్సిలర్లు ప్రజల జీవనోపాధికి ఆటంకం కలుగుతున్న మౌనం

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న పరిరక్షణ సమితి సభ్యులు

మౌన దీక్ష చేస్తున్న పరిరక్షణ సమితి సభ్యులు

వహించడం సరైనది కాదన్నారు. పదవులు కాపాడుకునేందుకు అధికార పార్టీ పాలకుల ఒత్తిడికి భయపడడం మంచిది కాదని అన్నారు. ప్రజల అచలపక్షంలో ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలకు మద్ద తు తెలపాలని అన్నారు. లేనిపక్షంలో అధికార పార్టీ కౌన్సిలర్ల ఇళ్లను ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. 40సంవత్సరాలుగా కొనసా గుతున్న సంత స్థలం 30ఎకరాల 19గుంటలు శ్రీ వేణుగోపాలస్వామి ఆల యం పేరిట ఉందన్నారు. దాన్ని 2007లో పూజారులు రెండు ఎకరాల స్థలానికి ఓఆర్‌సీ తీసుకొస్తే పట్టణ ప్రజలందరు ఐక్యంగా పోరాడి ఎఆర్‌సీ రద్దు చేయించారని అన్నారు. అలాంటిది తెలంగాణ ప్రభుత్వం తీసుకొ చ్చిన ఓఆర్‌సీ ఎందుకు రద్దు చేయరని వారు ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ఆలయ భూమి అన్యాక్రాం తం కాకుండా అలాగే ఉంచేలా అందరు కలిసి రావాలని అన్నారు. భూమి ని రక్షించుకునేందుకు ఎలాంటి త్యాగాలకైనా ఆందోళనకైన వెనకాడేదే లేదని స్పష్టం చేశారు. ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనసాగు తున్న ఆందోళనలో భాగంగా ఈనెల 24న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని, ఈనెల 26న పట్టన బంధుకు పిలుపుని స్తామని తెలిపారు.పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమీషనర్ జాన్ కృపాకర్ అందించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి,సభ్యులు, కౌన్సిలర్లు పార్వతి మహేం దర్‌గౌడ్, సువర్ణ వెంకటరాములు,అశ్విని సత్యనారాయణ, అచలపక్షం నాయకులు గణపురం కృష్ణయ్య, విజయవర్ధన్ రెడ్డి, వెంకట్ రాములు, దయాకర్ రెడ్డి, వేమారెడ్డి, గోనెల సహదేవుడు, ఎం.రాజశేఖర్, వెంకట రమణ, ఎల్లస్వామి, కిషోర్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ గ్రామర్ పాఠశాలలో ఘనంగా ఉగాది సంబరాలు

● ముఖ్య అతిథిగా హాజరైన రాచాల

వనపర్తి ప్రతినిధి,మార్చి21 ప్రభాతవార్త: చదు వుతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను కూడా విద్యార్థులకు నేర్పించడం అభినందనీ యమని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. మంగళవారం కొత్త కోట పట్టణంలోని బెస్ట్ గ్రామర్ ఉన్నత పాఠ శాలలో శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగది సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జావేద్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాచాల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉగాది వేడుక లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రకృతిలోని మార్పులకు అను గుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, ఋతు వులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతుందని అన్నారు. ఉగాది తెలుగు

చిన్నారులతో కలిసి ఉగాది సంబరాల్లో పాల్గొన్న రాచాల

పాఠశాల కరస్పాండెంట్ దంపతులను సన్మానిస్తున్న రాచాల యుగంధర్ గౌడ్

లోగిళ్లలో నవకాంతులను నింపుతుందని అన్నా రు. విద్యార్థులు మంచిగా చదివి తాము చదు వుకున్న పాఠశాలతో పాటు తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంచాలని అన్నారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు సంప్రదాయ వస్త్ర ధార ణతో అలరించారు. ఒక ముస్లిం అయ్యి ఉండి కూడా హిందూ సంప్రదాయాలను సైతం గౌం ‌విస్తూ పాఠశాలలో గొప్ప కార్యక్రమాన్ని నిర్వ హించిన జావేద్ అలీ దంపతులను రాచాల సన్మానించారు.అనంతరం ఉగాది పచ్చడి విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ మునీరా ఖాతూన్, పద్మావతి హీరో షోరూం నిర్వహకులు రవి కుమార్,కృష్ణవేణి స్కూల్‌కరస్పాండెంట్ గట్టు మల్లేష్‌గౌడ్, రామాలయం పూజారి రఘు, బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

◆ భక్తిశ్రద్ధలతో సరస్వతీదేవికి విద్యార్థుల పూజలు

దేవరకద్ర,మార్చి21 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వ హించారు. బుధవారం సెలవు ఉండటంతో ఒక రోజు ముందుగానే ఈ వేడు కలను సాంప్రదాయరీతిలో పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయక వస్త్రధారణలో విద్యార్థులు నూతన తెలుగు సంవత్సరాదికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చదువులతల్లి సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధల తో పూజలు నిర్వహించారు. శ్రీ శోభకృత నామ సంవత్సరంలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా అన్ని శుభాలే జరుగాలని వారంతా మాకుమ్మడిగా ఆ దేవిని కోరారు.ఉగాది విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు మల్లేశ్వరి, నందిని,నిచిత, భవాని,అముక్తమాల్యద,సాత్విక్‌లు చేసిన చక్కని నృత్యాలు, అలపించిన గేయాలు అందరిని ఆకట్టుకొన్నాయి.ఈ సందర్భంగా విద్యా ర్థులకు బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం ఉగాది పచ్చడిని అర గించి ఒకరికొకరు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,కల్పన,ఎస్‌యంసీ చైర్మెన్ జంగ చిన్న కాశన్న,నాయకులు మన్యంకొండ,కోటకొండ కనకప్ప,వెంకట్‌రాములు,శ్రీనివాసులులతో పాటు ఆయా తరగతుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమం

శ్రీరంగాపురం,మార్చి 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 3వ సెంటర్‌లో పోషణ పక్షం సందర్భంగా వంటల ప్రోగ్రాం నిర్వ హించినట్లు మండల అంగన్వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. మంగళ వారం కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్-3లో అంగన్వాడీ చిన్నారుల తల్లి దండ్రులైన కళాదతి మహేష్, లలిత నరసింహా చే ఆహారం అవగాహన, వంటలు వండే ప్రోగ్రాం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాల్లో ఈనెల 21నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు పోషన పక్షం కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ప్రతి రోజు మినిట్స్ ప్రకారంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు పోషల లోపం ఎవరి కి ఉండరాదనే ఉద్దేశంతో చిరుధాన్యాలు, పోషకాహారం పై అవగాహన కల్పి స్తారని అన్నారు. వంట ప్రోగ్రాంలో జొన్న కిచిడి గోధుమ పాయాసం, పిల్లల తల్లిదండ్రులు తయారు చేశారు. ఈ సందర్భంగా పోషణ ఆహారం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రాజు, గ్రామ కార్యదర్శి నందకిషోర్, గ్రామపంచాయితీ సభ్యులు చంద్రశేఖర్, మద్దిలేటి, అంగన్వాడీ టీచర్ మంజులరాణి, ఆశ వర్కర్ భాగ్యలక్ష్మీ, మహిళా సంఘం సభ్యులు గోపమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం.. తప్పిన ప్రమాదం

వెల్దండ, మార్చి21 ప్రభాతవార్త: వెల ్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై హైదరాబాద్ నుంచి కల్వ కుర్తికి వస్తున్న కల్వకుర్తి డిపోకు చెందిన బస్సు బస్‌స్టేజీ వద్ద ప్రయాణీకుల కోసం నిలుపగా వెనుక నుంచి కల్వకుర్తి డిపోకు చెందిన మరో బస్సు బలంగా ఢీకొట్టడంతో ముందు బస్సు వెనుక భాగంలోని అద్దాలు ధ్వంస మయ్యాయి. ప్రయాణీకులకు పెను ప్రమాదం తప్పింది. బస్సు స్టేజీల వద్ద బస్సులు అతి వేగంగా వెళ్తుండటంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యని ప్రయాణీకులు పేర్కొంటున్నారు.

వార్షికోత్సవ వేడుకలు

ఉట్కూర్,మార్చి 21 ప్రభాతవార్త : ఎంపిపిఎస్ ఉర్దూ మీడియం పాఠశాల ఉట్కూర్‌లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థుల ఆట, పాటలతో పాఠశాల వాతావరణం సందడిగా కొనసాగింది. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కేవలం మార్కుల కోసం పాఠ్య పుస్తకాలకు పరిమితం చేసే కేంద్రాలుగా కాకుండా విద్యార్థులు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో మానసిక ఉల్లాసంతో సంపూర్ణ అభివృద్ధి చెందే కేంద్రాలుగా పని చేస్తున్నాయని చెప్పుటకు నిదర్శనమే నేడు పాఠశాలలో నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలే నిదర్శనమన్నారు. సమాజ భాగస్వామ్యం మరింత అందిస్తే ఈ పాఠశాలలే మన గ్రామ అభివృద్ధికి దిక్సూచిలా నిలుసానతయని, మన ఊరు మనబడి ద్వారా కొంత వరకు మన పాఠశాలలు, కార్పోరేట్ స్థాయి హంగు ఆర్భాటాలతో కళకళలాడుతున్నాయన్నారు. పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక దేవాలయాలని ఇక్కడ అనునిత్యం విద్యార్థుల కోసం నిరంతరం తపించే ఉపాధ్యాయులు ఉంటారని విద్య అంటే కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదు అనేక రకాల ఆట, పాటలతో కూడిన సహ కార్యక్రమాలు నేర్పించినప్పుడే పాఠశాలపై విద్యార్థికి, ఆసక్తి అనురాగం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫజల్ అహ్మద్, ఛైర్మన్ అబ్దుల్ ఖాలిక్,మాజీ ఛైర్మన్లు మునీర్, వికార్, అన్వర్, వార్డు సభ్యులు ఇస్మాయిల్, ఉపాధ్యాయులు, అబ్దుల్‌గఫార్,అబ్దుల్ కరీం, జరీనాబేగం, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మక్తల్ రూరల్,మార్చి 21 ప్రభాతవార్త: మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి స్థానిక తహసిల్దార్ తిరుపతయ్యతో కలిసి క్యాంపు కార్యా లయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కళ్యాణలక్ష్మి పేరుతో వారికి ఆర్థికంగా ఒక భరోసానిచ్చిన గొప్ప వ్యక్తి సీఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కుటుంబంలో 18 సంవత్సరాలు

చైతన్యంతో ఓటేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు

స్వీట్లు పంచుకుంటున్న ఉపాధ్యాయులు

మక్తల్,మార్చి 21 ప్రభాతవార్త: మార్పును కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపర్చిన అభ్యర్థి ఏవి ఎన్‌రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయులందరికి మక్తల్ తపస్‌శాఖ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ మాట్లడుతూ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్సీ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. చైతన్యవంతంగా ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకుని ఏవిఎన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ఎంతో శుభసూచకం అని అన్నారు. కార్యక్రమంలో మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని ప్రధానోపాధ్యాయులు రఘువీర్ నామాజీ, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, మండల గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, మండల అధ్యక్షుడు రవిందర్, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్, కెజిబివి, గురుకుల ఉపాధ్యాయులు మాధవి, రాధిక, రేణుక, శ్రీలత, సుధ,శ్వేత పాల్గొన్నారు.

టీఎస్‌ఆర్టీసీ ద్వారా భద్రాద్రి తలంబ్రాలు

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి21, ప్రభాతవార్త: టీఎస్‌ఆర్టీసీ ద్వారా భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే అందించే ఏర్పాటు చేసినట్లు మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ తెలిపారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గోడపత్రికను ఆవిష్కరించారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే భద్రాద్రి శ్రీ సీతారామస్వామి కల్యాణ తలంబ్రాలను రూ.116 చెల్లిస్తే ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా ఇంటివద్దకే అందించే ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం వెళ్లి కల్యాణం తిలకించే అవకాశం లేనివాళ్లు తలంబ్రాలు పొందలేని వారి కోసం ఈ సౌకర్యం కల్పించినట్లుతెలిపారు. తలంబ్రాలు కావాలనుకునేవారు 91542 98630,9154298612నెంబర్లకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, డిపోమేనేజర్ బిసుజాత, రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శివకృష్ణ, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మహేశ్ పాల్గొన్నారు.

ప్రజల్లో విద్వేషాలు సృష్టిస్తే చర్యలు

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం ప్రజల్లో విద్వేషాలను సృష్టించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ నరసింహ అన్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అసభ్యకరమైన పదజాలంతో పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ఈ మధ్య కాలంలో కొందరు విదేశాల్లో ఉన్న వారు తమపై చర్యలు తీసుకోలేరని భ్రమలో ఉండి ఇష్టారీతిగా పోస్టులు పెడుతున్న విషయం తమ దృష్టికి వస్తున్నాయని, 24గంటలు 365 రోజులు నిఘా ఉంటుందని, ఎవరినీ వదిలిపెట్టమన్నారు. మత విద్వేశాలు రెచ్చగొట్టినా, ఇతరుల స్వేచ్ఛ భంగం కలిగేలా పోస్టులు పెట్టినా చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. కేసులు నమోదైన వారికి, పాస్ పోర్టులు రద్దయిన వారికి ఎట్టిపరిస్థితుల్లో మళ్లీ పాస్‌పోర్టులు జారీ కావని తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ,ఎక్కడో జరిగిన సంఘటనలను వక్రీకరిస్తూ ఊహాజనితమైన పోస్టులు పెట్టడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడితే వారిపై నమోదైన కేసుల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాంటివాటిపై పీడీ యాక్టు కూడా నమోదు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

ఉగాది పండగ పూట అంగన్వాడీ కార్యకర్తలు పస్తులు ఉండాలా..?

● అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు అధికారులు పట్టించుకోరా?

వనపర్తిటౌన్,మార్చి 21 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్స్,ఆయా లతో అధికారులు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని పుట్ట ఆంజనేయులు ఒక ప్రకటనలో ఆరోపించారు.9నెలల జీతాలు,5నెలల రూమ్ రెంట్స్,4నెలల వెజిటేబుల్స్ బిల్స్ 2నెలలగ్యాస్ బిల్స్, 2ఐ,ఎల్‌ఏ ట్రాయింగ్ టీఏ, డీఏ లు ఇప్పటి వరకు సరిగ్గా రావడం లేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగ కు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పస్తులు ఉండాల్సిన అవసరమేంటని ఆయన ప్రశ్నించారు. గట్టిగా అడుగుతే కొందరు బిల్స్ వేస్తారు,కొందికి వేయరు, అడిగితే ఏవేవో కారణాలు చెప్పి తప్పించుకుంటారని అన్నారు.కొత్త సంవత్సరం ఉగాది రోజున అంగన్వాడీలకు జీతాలు లేవు, జీతాల మీద ఆధారపడిన కుటుంబాలు 70% ఉన్నారని పండుగకి కుటుంబాన్ని పస్తులు ఉంచాలా? అని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఆయాలతో శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. 9నెలల నుండి జీతాలు చెల్లించకపోగా పోషణ పక్వాడా పోగ్రాం చేయాలని రోజు ఇబ్బంది పెడుతున్నారు కానీ పండక్కి జీతాలు రాకున్నా పట్టించుకోని అధికారులు, కాల్ చేసిన రిస్పె ఇవ్వరు ప్రోగ్రాం మాత్రం చేయాలని అంటున్నారని అన్నారు. గట్టిగా అడిగితే వాళ్లపై కక్ష సాధింపులు చేస్తారని ఇది అధికారుల పనితీరు అని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఆన్‌లైన్ చేయకుంటే ఎందుకు మీకు జీతాలు అంటారు. వయస్సు మీద పడిన అంగన్వాడీ టీచర్స్, ఆయలు ఉన్న వాళ్లకు రిటైర్మెంట్ గురించి పట్టించుకోరు. అనారోగ్యంతో బాధపడుతూ, చనిపోయిన టీచర్స్ హెల్పర్స్ ఎందరో ఉన్నారని అన్నారు. కనీసం వాళ్లని పలకరించడానికి కూడా రారు, కానీవర్క్ చేయాలని ఫోర్స్ చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.పండగకి పస్తులున్న అంగన్వాడీ, టీచర్స్, ఆయాలకు వెంటనే బకాయి వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని లేదంటే దశలవారీగా ఆందోళనకు సిద్ధమవుతాయని ఆయన అధికారులను హెచ్చరించారు.

ఉగాది పచ్చడికి వేపపువ్వు దొరకట్లే..!

◆ వైరస్‌తో చాలాచోట్ల ఎండిపోయిన చెట్లు

◆ ఎండిన చెట్లనుంచి పువ్వు తెంచేందుకు జనం జంకు..

మక్తల్,మార్చి 21 ప్రభాతవార్త: ఉగాది నాటికి ఆరురాలి కొత్త చిగుళ్లు వేయడంతో పాటు పూత పూయాల్సిన వేపచెట్లు ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఒకప్పుడు ఉగాది వచ్చిందంటే ఇంటి ఆవరణలోనో,ఇంటికి ఆ పక్కో,ఈ పక్కో దొరికిన వేప పువ్వు కోసం ఇప్పుడు వెతుక్కోవాల్సి వస్తోంది. పాలమూరు,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాలుగేళ్ల క్రితం వేప చెట్లపై కనిపించిన వైరస్ ప్రభావం క్రమంగా పల్లెలకు విస్తరించింది. రాష్ట్రంలోని ప్రతి 10 వేపచెట్లలో 8 వైరస్ ప్రభావంతో మాడిపోయాయి. కొన్ని చెట్లు సగం ఎండిపోయి సగం ఆకుపచ్చగా కనిపిస్తున్నాయి. పూర్తి ఆరోగ్యంగా ఉన్నచెట్లు ఎక్కడో ఒకటి, రెండే కనిపిస్తున్నాయి. వాటికి కూడా చిటారు కొమ్మల్లో పువ్వు ఉంటోంది. పట్టణాలు, సిటీల్లో కాంక్రీట్ నిర్మాణాల కారణంగా వేపచెట్లు క్రమంగా మయమవుతున్నాయి.

ఎండిపోయిన వేపచెట్టు

పచ్చడిలో వేసుకోవాలా? వద్దా?...

తెలుగు సంవత్సరాది రోజు షడ్రుచులతో ఉగాది పచ్చడి చేసుకోవడం తెలుగు ప్రజల ఆచారం.ఇందులో కారం,పులుపు,వగరు, ఉప్పు,తీపి, చేదు ఇలా ఆరు రుచులతో ఉగాదిపచ్చడి చేయడం ఆనవాయితీ. పులుసు కోసం చింతపండు, వగరు కోసం మామిడి పిందెలు, తీపికోసం బెల్లం, చేదు కోసం వేపపువ్వును వాడుతారు. తెగుళ్ల బారినపడి చెట్లు ఎండిపోతుండడంతో వేప పూతను పచ్చడిలో కలుపుకోవాలా వద్దా అనే విషయంలో జనం వెనకాడుతున్నారు.

జిల్లాలో పోషన్ పక్వాడా కార్యక్రమాలు

■ జిల్లాలో మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు పోషన్ పక్వాడా 2023 కార్యక్రమాలు

■ మిల్లెట్ల ఆరోగ్య ప్రయోజనాలు, సాగు సుస్థితరతపై అవగాహన కల్పించాలి

■ పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడంలో మిల్లెట్ ఫుడ్ పాత్రపై వ్యాస రచన, డ్రాయింగ్, న్యూట్రిషన్ ఫెయిర్ నిర్వహణ

■ కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కార్యక్రమాలు

■ వనపర్తి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

వనపర్తి ప్రతినిధి,మార్చి 21 ప్రభాతవార్త: జిల్లాలో మార్చి 20నుండి ఏప్రిల్ 3వరకు పోషన్ పక్వాడా 2023 కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులతో మార్చి 20నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించనున్న పోషన్ అభియాన్‌లో పోషన్ పక్వాడా 2023 కార్యక్రమం పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ మిల్లెను ఆహారంగా ప్రతిరోజు తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీ లకు, ప్రజలకు పక్షం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను కార్యాచరణ ప్రకారం ఆవాసం చేసినట్లు తెలిపారు. పోషన్ పక్వాడ 2023 వేడుకల కింద పోషకాహార మిల్లెట్ల కోసం శ్రీ అన్న/ మిల్లెట్ల ప్రచారం, ప్రజాదారణ, స్వస్థ్ బాలక్ స్వర్థ ఆరోగ్యమైన పిల్లల పోటీ వేడుకలు అంగన్వాడీలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం అనే మూడు కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని, నిర్వహించిన కార్యకలపాల వివరాలను జన ఆందోళన్ డ్యాష్ బోర్డు పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వివరాలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రజలకు ప్రతిరోజు మిల్లెట్ ఫుడ్ ను ఆహారంగా తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి, ప్రజలకు, గర్భిణీ మహిళలు తీసుకోవాలని సూచించడంతో పాటు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 23,24 తేదీల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ట్రైబల్, సోషల్ వెల్ఫేర్, బీసీమైనార్టీ పాఠశాల్లో పోషకాహార లోపాన్ని నిర్మించడంలో మిల్లెట్ పాత్రపై వ్యారచన, డ్రాయింగ్, న్యూట్రిషన్ ఫెయిర్ పోటీలను, మిల్లెట్ ఫుడ్ ఉపయోగాలపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని అందరు మహిళలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలను నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా గతంలో తీవ్ర అనిమియా పరీక్షలను నిర్వహించాని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, డీడబ్లూఓ, డీఆర్డీఓ, డీపీఓ, డీఎంహెచ్‌ఓ, బీసీ మైనార్టీ, సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం

● గ్రామీణ యువత అన్ని రంగాల్లో రాణించాలి: ఎంపీపీ మేఘారెడ్డి

పెద్దమందడి,మార్చి 21 ప్రభాతవార్త: మండల పరిధిలోని గౌరాయికుంట తాండాకు చెందిన (64)గణ్య నాయక్ శనివారం పెద్దమందడి దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. గణ్య నాయక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని టీఎమ్ ఆర్ యువసేన గ్రామ అధ్యక్షుడు ఆ తాండా ఉపసర్పంచ్ ఆంజనేయులు నాయక్ ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఎంపీపీ పంపిన రూ.5వేలను ఉపసర్పంచ్ ఆంజనేయులు నాయక్, మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, గ్రామ పెద్దలు రాందాసు నాయక్ తదితరులు గణ్య నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. దాంతో పాటు మద్దిగట్ల గ్రామానికి చెందిన యువకుడు తాపీ మేస్త్రీ అయిన మణ్యంకొండ ఇటీవల మేస్త్రీ పని చేస్తుండగా ప్రమాదంలో కిందపడి రెండు చేతులకు తీవ్ర గాయాలు కావడంపై ఆ గ్రామ టీఎమ్ ఆర్ యువజన సంఘం సభ్యులు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లగా రూ.3వేల ఆర్థిక సహాయన్ని మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్ పలువురు గ్రామస్తులు యువకులు మణ్యంకొండ కు రూ.3వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. అలాగే చిన్నమందడి నరగామంలో యువత కోరిక మేరకు రూ.4వేలు అందజేశారు. క్రీడా సామాగ్రిని కొనుగోలు చేసుకొని యువత క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ని ఆ గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

మద్దిగట్లలో గాయపడిన మేస్త్రీ మన్యంకొండకు రూ.3వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న టీఎమ్ఆర్ యువజన సంఘం సభ్యులు

చిన్నమందడి యువతకు క్రీడా సామాగ్రి కోసం రూ.4వేల ఆర్థిక సహాయం చేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గణ్య నాయక్ కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

దేశ రాజకీయాల్లో బలమైన శక్తిగా గులాబీ పార్టీ

● ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని చూడలేక తప్పుడు ప్రచారాలు

● తెలంగాణలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు

● ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మెల్సీ రవిందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే అబ్రహం

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవిందర్‌రావు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్

ఇటిక్యాల,మార్చి 21 ప్రభాతవార్త: దేశ రాజకీయాల్లో బలమైన శక్తిగా గులాబీ పార్టీ ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 9 ఏండ్లుగా చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోయి అసత్య ప్రచారాలు చేస్తున్నాయని తెలంగాణలో ప్రతి గపడ గపడకు అన్ని వర్గాల వారికి సంక్షేమపథకాలు అందతున్నాయని అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పార్టీలోకి రావడంతో పార్టీ మరింత బలోపేతం అయిందని అలాగే వచ్చే ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని వడ్డేపల్లి మండలానికి నాలుగళ్లలో వివిధ పథకాలకు 195 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు అలాగే మల్లమ్మకుంట రిజర్వాయర్ ఏర్పాటుకు కృషి చేస్తానని పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుందని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవిందర్‌రావు అన్నారు. మంగళవారం వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ రవిందర్‌రావు,జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఇంఛార్జి ఎమ్మెల్సీ రవిందర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని క్షేత్రస్థాయిలో పార్టీ కార్యాకర్తలను సమన్వయం చేసుకోవడం పార్టీకోసం కష్టపడ్డ వారిని గుర్తించడం అలాగే ఎన్నికలు సమీపిస్తుండడంతో పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండాను అలంపూర్ నియోజకవర్గంలో ఎగురవేయాలని బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చల్లా వెంకటరామిరెడ్డి రావడం ఎంతో సంతోషమని ఆయన రాకతో మరోసారి అలంపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని కార్యకర్తలకు వివరించారు. అలంపూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అబ్రహాం అందరిని కలుపుకుపోయి పార్టీ బలోపేతం చేసేందుకు పనిచేయాలని సూచించారు.ప్రతి కార్యకర్తకు పార్టీ కన్నతల్లి లాంటిదని కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుందని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రతి గడప గడపకు తీసుకువెళ్లి వివరించాలన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 9 ఏళ్లలోనే ఎంతో అభివృద్ధిని సాధించిందని తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని రైతులు, నూతన ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని దేశంలో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు పూర్తిస్థాయిలో తనవంతు కృషి చేస్తానని కార్యకర్తలకు భరోసా కల్పించారు.అనంతరం ఎమ్మెల్యే అబ్రహాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు ప్రతి కార్యకర్త వివరించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తుందని వీటిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని ప్రతి గడప గడపకు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇలాంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదన్నారు.తనగల గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు జంబురామన్‌గౌడ్, సీనియర్ నాయకులు తనగల సీతారాంరెడ్డి, ఎంపిపి రజిత, జడ్పీటిసిలు సుగుణమ్మ, రాజు, మున్సిపల్ చైర్మన్లు, కరుణ, మనోరమ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు డా.అజయ్, కోట్లఅశోక్‌కుమార్‌రెడ్డి, రంగారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆంజనేయులుగౌడ్, కిశోర్, రవిప్రకాష్, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంథాలయాల నిర్వహణ శిక్షణ విజయవంతం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5వేల పాఠశాలల్లో మొదలు పెట్టిన గ్రంథాలయ నిర్వహణ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలోని 150 పాఠశాలలో మొదటి ఫేజ్‌లో భాగంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఒక రోజు గ్రంథాలయ నిర్వహణ పఠనవ్యూహాలు మార్గదర్శకాలు అనే శిక్షణ 50 మంది ఉపాధ్యాయులతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ పిల్లలో గ్రంథాలయాల నిర్వహణ సరిగ్గా జరిగితే పిల్లల్లో చదవడం బాగా అభివృద్ధి జరుగుతుందని, పాఠశాల స్థాయిలో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. మార్గదర్శకాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటయ్య,జిల్లా సైన్స్ అధికారి కృష్ణా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మయ్య, రిసోర్స్ పర్సన్ లక్ష్మినర్సింహ్మారావు, మణికంఠ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

అభాగ్యులకు అండగా సీఎం రీలిఫ్ ఫండ్: ఎమ్మెల్యే

కల్వకుర్తి, మార్చి21 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు గాయపడిన క్షతగాత్రులకు, అనారోగ్య భారిన పడి చికిత్సలు చేయించుకోలేని అభాగ్యులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీని అందించి అభాగ్యులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన బారయ్యకు రూ.47వేలు, కల్వకుర్తికి చెందిన సిలార్‌పల్లికి చెందిన జంగాండ్లికి రూ.36వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి మహిళలకు, రైతులకు,క్షతగాత్రులను ఆదుకునేందుకు ఆర్థిక సహాయంతో పాటు సదుపాయాలను కల్పించి వారి కుటుంబానికి భరోసా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు పట్ల హర్షం

కోయిల్‌కొండ,మార్చి 21 ప్రభాతవార్త: నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి కోయిల్‌కొండ మండల కేంద్రానికి అధునాతన బస్సు స్టేషన్ నిర్మాణం కోసం రూ. 40 లక్షలు, గ్రంథాలయ భవన నిర్మాణం కోసం రూ. 60 లక్షలు మంజూరు చేయడం పట్ల కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, ఎంపిపి శశికళ బీంరెడ్డి,జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. కోయిల్‌కొండ మండలానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అధిక నిధులు తెచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కంటి లోపాలు లేకుండా శస్త్ర చికిత్సలు చేయించుకోవాలి : ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

పెద్దమందడి,మార్చి 21 ప్రభాతవార్త: మండల పరిధిలోని జగత్పల్లి, చిన్నమందడి గ్రామాల్లో మంగళవారం జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డిలుకంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన వారు శస్త్ర చికిత్సలు చేయించుకొని ఉచితంగా మందులు, కళ్లదాద్దలను తీసుకోవాలని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి లు సూచించారు. అనంతరం చిన్నమందడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు ప్రభుత్వం తరుపున వచ్చే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందజేయాలని ప్రతి విద్యార్థి పట్ల ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలనిఅంగన్వాడీ టీచర్లను వారు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం ప్రగతి పౌష్టికాహార పంపిణీ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నమందడిలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్, ఎంపీపీ

ఇసుక ట్రాక్టర్లను అదుపు చేయండి

◆ మా పంట పొలాలు తొక్కిస్తున్నారు ◆ వర్మూరు గ్రామస్తుల ఆందోళన

మాగనూరు,మార్చి 21 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల